నేడు రక్తదాన శిబిరం

రంగారెడ్డినగర్: స్వామి వివేకానంద 162వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం గాంధీనగర్ కమ్యూనిటీ హాల్‌లో వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు సంఘం అధ్యక్షుడు లక్ష్మీనాథ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ జీడిమెట్ల సౌజన్యంతో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు రక్తదాన శిబిరం కొనసాగుతుందని తెలిపారు. స్థానిక యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేయాలని కోరారు.

సదుపాయాల కల్పనకు కృషి


పనులు ప్రారంభిస్తున్న హన్మంతరెడ్డి

జీడిమెట్ల: ప్రజలకు కావాల్సిన సదుపాయాలను కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంతరెడ్డి అన్నారు. శనివారం పార్టీ కార్యకర్తలతో కలిసి 130 డివిజన్ కృషి కాలనీలో కమ్యూనిటీహాల్ పనులను ప్రారంభించారు. మంత్రి శ్రీధర్‌బాబు స్పెషల్ ఫండ్స్ రూ.10 లక్షలతో పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో విజయభాస్కర్‌రెడ్డి, మజీద్ పాష, రాజిరెడ్డి, వెంకట్‌రెడ్డి, ఆనంద్, అంజిరెడ్డి, నర్సాగౌడ్, సత్తిరెడ్డి, శాంతయ్య, స్వామి, ప్రభాకర్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ



కుత్బుల్లాపూర్: గాజులరామారం ఎస్‌వీఆర్ గ్లోబల్ స్కూల్‌లో బూమ్స్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శనివారం కరాటే పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో దాదాపు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 30 మంది విద్యార్థులు ఎల్లో బెల్ట్, 25 మంది విద్యార్థులు ఆరెంజ్ బెల్ట్ , 40 మంది గ్రీన్ బెల్ట్, ఐదుగురు బ్రౌన్ బెల్ట్ సాధించారు. మాస్టర్ ఎల్.కృష్ణ బూమ్స్ మాట్లాడుతూ.. విద్యార్థులు వివిధ విభాగాల్లో ప్రతిభ కనపరిచారని, వచ్చే నేషనల్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనడానికి సిద్ధమవుతున్నారని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్వీఆర్ఎస్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ పున్నారెడ్డి హాజరయ్యారు.

శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు కసరత్తు చేస్తున్నారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పరీక్షలు జరుగనున్నాయి. మెయిన్ పరీక్షతో పాటు ప్రీ ఫైనల్స్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. విద్యార్థులను గ్రూపులుగా విభజించి 40 రోజుల ప్రణాళికలను అమలు చేయనున్నారు. నియోజకవర్గంలోని దుండిగల్, కుత్బుల్లాపూర్, బాచుపల్లి మండలాల్లోని 21 ప్రభుత్వ పాఠశాలల్లో 2 వేల మంది పదో తరగతి విద్యార్థులు ఉన్నారు.

- పది విద్యార్థులకు ప్రత్యేక తరగతులు
- 40 రోజుల పాటు ప్రణాళికలు
- 21 ప్రభుత్వ పాఠశాలల్లో 2 వేల మంది విద్యార్థులు


భౌరంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతులకు హాజరైన విద్యార్థులు

దుండిగల్: 2014-15 విద్యా సంవత్సరంలో విద్యార్థులు బట్టీ విధానానికి పూర్తిగా స్వస్తి పలకడమే ధ్యేయంగా రాష్ట్ర విద్యాశాఖ నిరంతర సమగ్ర మూల్యాంకన(సీసీఈ) విధానాన్ని అమలుల్లోకి తీసుకొచ్చింది. గతంలో విద్యార్థులు సబ్జెక్టుల్లో ఉన్న ప్రశ్న, జవాబులను మాత్రమే చదువుతూ బట్టీ పట్టేవారు. కానీ ఈ విధానం కారణంగా ఉపాధ్యాయులు పాఠాలను చెప్పే సమయంలోనే విద్యార్థులకు ఎంత మేర పాఠ్యాంశం అర్థమవుతుందో తెలుసుకునేందుకు వారితోనే స్వయంగా ప్రశ్నలు రూపొందించి జవాబులు రాయిస్తారు. దీంతో సదరు పాఠంపై విద్యార్థులకు పూర్తిగా అవగాహన రావడంతో పాటు పరీక్షల సమయంలో ఎలాంటి ప్రశ్నలు ఇచ్చినా సులభంగా జవాబు రాసే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు. మొదట్లో ఈ విధానం పట్ల విద్యార్థులు కొంత తడబడినా క్రమేణ పుంజుకున్నారు.

40 రోజుల పాటు ప్రణాళికలు

పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచే విధంగా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పక్కా ప్రణాళికలు రూపొందించారు. ముందుగా సిలబస్ మొత్తం పూర్తి చేసి ప్రతి రోజు అన్ని సబ్జెక్టుల్లో ఒక్కో పాఠాన్ని బోధించనున్నారు. రోజుకు ఒక సబ్జెక్టును ఎంచుకొని స్లిప్ టెస్ట్‌లు నిర్వహించేలా ప్లాన్ చేశారు. ఈ నెల 20వ తేది నుంచి 40 రోజుల పాటు ప్రణాళికను అమలు చేయనున్నారు.

ప్రత్యేక తరగతులు

స్పెషల్ టెస్టులను సైతం నిర్వహించి విద్యార్థుల ప్రతిభను అంచనా వేస్తారు. ఆయా సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తున్నారు. ఈ నెల 6వ తేదీ నుంచి ఉదయం 8 నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 5.10 వరకు అదనంగా రెండు గంటల పాటు ప్రత్యేక తరగతులను నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. దీనికి తోడు తల్లిదండ్రులతో నిత్యం సమావేశాలు ఏర్పాటు చేసి విద్యార్థుల పని తీరును వారికి వివరిస్తున్నారు.

క్రమంగా పెరుగుతున్న ఉత్తీర్ణత శాతం

ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం క్రమంగా పెరుగుతూ వస్తోంది. గతంలో పోలిస్తే ఈ విద్యా సంవత్సరం శాతాన్ని పెంచేందుకు అధికారులు, ఉపాధ్యాయులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. 2015-16లో 53 శాతం, 16-17లో 61, 17-18లో 65, 18-19లో 78 శాతం సాధించారు. కరోనా కారణంగా రెండేళ్ల అనంతరం 2021-22లో 66, 22-23లో 77, 23-24లో 64 శాతం ఉత్తీర్ణత సాధించారు.

వెనుకబడిన విద్యార్థులపై ఫోకస్



వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకంగా ఫోకస్ చేశాం. ఈ నెల 6వ తేదీ నుంచి రెండు గంటల పాటు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. అనంతరం 40 రోజుల పాటు ప్రణాళికలను అమలు చేస్తాం. ప్రతి రోజు ఒక్కో సబ్జెక్టుపై స్లిప్ టెస్టులను నిర్వహిస్తాం. సంక్రాంతి సెలవుల అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు.

– ఎన్.రాంరెడ్డి, భౌరంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం

20 నుంచి ప్రత్యేక ప్రణాళికలు



ఈ విద్యా సంవత్సరంలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఉన్న భయాన్ని పోగొట్టి సందేహాలను నివృత్తి చేస్తూ పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సైతం ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహిస్తున్నాం.

– జెమిని కుమారి, ఎంఈఓ, కుత్బుల్లాపూర్.


కార్మికులకు అందుబాటులో ఉంటా


లేజర్ బ్లేడ్ కంపెనీ యూనియన్ నాయకులతో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

కుత్బుల్లాపూర్: లేజర్ బ్లేడ్ కంపెనీ యూనియన్ ఎన్నికలో గెలుపొందిన నాయకులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ను శనివారం కలిశారు. గెలుపొందిన యూనియన్ నాయకులను శ్రీశైలంగౌడ్ సన్మానించి మాట్లాడారు. తాను నిరంతరం కార్మికులకు అందుబాటులో ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.కాంతరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను లక్ష్మణరావు, పరుశురాం , వెంకటయ్య, అశోక్, ఆంజనేయులు, రమేష్ శివరాజ్, శ్రీనివాస్, ప్రభాకర్, శంకరయ్య, హఫీజ్, నారాయణరెడ్డి, నరసింహారావు, వినోద్, కన్నయ్య, సుధాకర్, వెంకటస్వామి, విష్ణు రామ్ పాల్గొన్నారు.

ఎంఎల్‌ఆర్‌ఐటీలో ఘనంగా హెల్లెనిక్ ఈవెంట్

దుండిగల్: దుండిగల్‌లోని ఎంఎల్‌ఆర్‌ఐటీ కళాశాలలో శనివారం హెల్లెనిక్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆస్ట్రేలియా పార్లమెంట్ సభ్యుడు జోహాన్ ముల్లహీ, ఆస్ట్రేలియా లేబర్ పార్టీ నాయకుడు ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జోహాన్ ముల్లహీ, ప్రవీణ్‌కుమార్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. మరో అతిథి ఎక్సెల్ గ్లోబల్ సర్వీసెస్ డైరెక్టర్ రామ్ కట్టెల సంస్థాగత దృక్పథం, వినూత్నత, నాయకత్వంపై ప్రత్యేక దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రావు, వైస్ చైర్మన్ మర్రి అరుంధతి, డైరెక్టర్ శ్రేయారెడ్డి, కో ఆర్డినేటర్ సందీప్ పాల్గొన్నారు.


ఈవెంట్‌కు హాజరైన ఆస్ట్రేలియా పార్లమెంట్ సభ్యుడు జోహాన్ ముల్లహీ తదితరులు

అక్రమ నిర్మాణాల కూల్చివేత


అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న సిబ్బంది

సుభాష్‌నగర్: ప్రభుత్వ స్థలాలు కబ్జా కాకుండా సెలవు దినాల్లో సైతం సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశామని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గులాం కలీం అన్నారు. గాజులరామారం డివిజన్ సర్వే నంబర్ 342 ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు చేపట్టడంతో రెండవ శనివారం అయినప్పటికీ గులాం కలీం నేతృత్వంలో 4 గదులు, మూడు బేస్‌మెంట్లను తొలగించారు. అధికారుల రాకతో పలుచోట్ల నిర్మాణాలను నిలిపివేసి కబ్జారాయుళ్లు పరారయ్యారు. సంక్రాంతి పండుగ సందర్భంగా వరుస సెలవులు రావడంతో కబ్జాదారులు ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలు చేపట్టకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

పండుగ ప్రయాణం


జీడిమెట్ల డిపో వద్ద వేచి ఉన్న ప్రయాణికులు


సుచిత్ర చౌరస్తాలో జిల్లాలకు వెళ్లే బస్సులో రద్దీ

సుభాష్‌నగర్: సంక్రాంతి పండుగ నేపథ్యంలో పాఠశాలలకు సెలవులు రావడంతో నగర ప్రజలు సొంత ఊర్లకు ప్రయాణమయ్యారు. దీంతో సుచిత్ర, షాపూర్ నగర్, జీడిమెట్ల డిపో, గండి మైసమ్మ బస్టాపులు ప్రయాణికులతో కిటకిటలాడాయి. నగరం నుంచి జిల్లాల వైపు వెళ్తున్న బస్సులు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి.

మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలిగా లక్ష్మి

నిజాంపేట్ : మేడ్చల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా రాజానోళ్ల లక్ష్మి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంతరెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలవడంతో ఆయన సన్మానించారు. కార్యక్రమంలో జాజాల రమ్య, సర స్వతి, శోభారాణి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



జీడిమెట్ల: విద్యుత్ మరమ్మతుల కారణంగా వివిధ ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనున్నట్లు విద్యుత్ అధికారులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జీడిమెట్లలోని ఆంధ్రపాలిమర్స్, జీడిమెట్ల ఫేజ్–5 ఏరియాలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5గంటల వరకు, అదేవిధంగా ఫాక్స్‌సాగర్, రాంరెడ్డినగర్ జీడిమెట్ల ఫేజ్ 5లోని కొన్ని ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, అదేవిధంగా రుద్రాలయ, భగత్‌సింగ్‌నగర్, హెటిరో, జీడిమెట్ల ఫేజ్ 5 ప్రాంతాల్లో మధ్యాహ్నం 1.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని అధికారులు కోరారు.


చింతల్ బీపీఎస్ ఒలంపియాడ్‌లో..


కొంపల్లి శివశివానీ ఎస్‌పీఎస్ హైస్కూల్‌లో .. శైలేష్ సంపతి, దీపిక సంపతి

హరిదాసుల వేషధారణ.. గంగిరెద్దుల విన్యాసాలు

సంక్రాంతి వేడుకలు అంబరాన్నంటాయి. నియోజకవర్గ పరిధిలో శనివారం పలు విద్యా సంస్థల్లో, కాలనీల్లో సంక్రాంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తెలుగు సంప్రదాయం ఉట్టిపడే విధంగా విద్యార్థులు దుస్తులు ధరించి గొబ్బెమ్మలను పేర్చారు. అదే విధంగా హరిదాసుల వేషధారణలో ఆకట్టుకున్నారు. కొందరు పతంగులు ఎగురవేస్తూ సందడి చేశారు. దీంతో పాఠశాలల్లో పండుగ వాతావరణం నెలకొంది..

– కుత్బుల్లాపూర్


జగద్గిరిగుట్టలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో..


అపురూప కాలనీ టీవీఆర్ హైస్కూల్‌లో ..


వేంకటేశ్వరనగర్ సత్‌జ్ఞాన్ స్కూల్‌లో జరిగిన వేడుకల్లో హరిదాసుల వేషధారణలో చిన్నారులు


సుభాష్‌నగర్ వివేకానంద విద్యామందిర్‌లో పతంగులతో చిన్నారులు


సూరారం నార్త్‌సిటీ హైస్కూల్‌లో..


మగ్దుమ్‌నగర్ శ్రీసాయి విద్యానికేతన్‌లో..

పోలీసుల సేవలపై ప్రత్యేక స్కాన్



సుభాష్‌నగర్: పోలీసుల సేవలపై ప్రజల అభిప్రాయం తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక స్కాన్‌ను ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ శనివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఈ ప్రత్యేకస్కాన్‌ను అతికించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిర్యాదులు, ఎఫ్ఐఆర్, ఈ చలాన్, పాస్‌పోర్టు ధ్రువీకరణ, ఇతర అంశములు ఈ స్కాన్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు.

యాచకుడి మృతి

సుభాష్‌నగర్: భిక్షాటన చేసే గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందాడు. ఈ ఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. సూరారం బస్టాప్‌లో శనివారం ఓ వృద్ధుడు అపస్మారక స్థితిలో పడి ఉన్నాడని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అతడిని పరిశీలించగా.. అప్పటికే మృతి చెంది ఉన్నాడు. మృతుడికి సంబంధించి ఎలాంటి వివరాలు తెలియలేదని, స్థానికంగా భిక్షాటన చేస్తూ ఉంటాడని స్థానికులు తెలిపినట్లు పోలీసులు పేర్కొన్నాడు. ఈ మేరకు మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి ఓబన్న

జయంతి సందర్భంగా ఘన నివాళి


కొంపల్లిలో ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

సుభాష్‌నగర్: తొలి స్వాతంత్ర్య సమరయోధుడు, అణగారిన వర్గాల మేల్కొలుపు వడ్డే ఓబన్న అని అఖిల భారత వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు వేముల లక్ష్మణ్ అన్నారు. గాజులరామారం డివిజన్ రావినారాయణరెడ్డినగర్ గాలిపోచమ్మ బస్తీలో వడ్డే ఓబన్న జయంతిని శనివారం ఘనంగా జరిపారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్‌తో కలిసి ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జాతీయ మహిళా అధ్యక్షురాలు వేముల తిరుమల దేవి, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు సాతాల గోపాల్, మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్వతి, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేగడి నాగేష్, మురళి, గ్రేటర్ హైదరాబాద్ యువజన సంఘం అధ్యక్షుడు నాగరాజు పాల్గొన్నారు

జగద్గిరిగుట్ట : వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. కొంపల్లిలో వడ్డెర సంఘం మేడ్చల్ జిల్లా గౌరవ అధ్యక్షులు శివరాత్రి బాలయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. బ్రిటీష్ వారి గుండెల్లో గుబులు పుట్టించిన ధీరుడు వడ్డే ఓబన్న అని వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి రాజిరెడ్డి, కొంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, వడ్డెర సంఘం సభ్యులు తిరుపతి, యాదగిరి, నాగయ్య, అశోక్, యాదగిరి పాల్గొన్నారు.

వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

వడ్డే ఓబన్న జయంతిని జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్‌లో అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వెంకటేష్, లక్ష్మణ్, గిరిబాబు, నాయకులు పాల్గొన్నారు.

సుభాష్‌నగర్: దూలపల్లిలో వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బ్రిటీష్ వారిని ఎదుర్కొనేందుకు రాయలసీమకు చెందిన నరసింహారెడ్డికి ముఖ్య అనుచరుడిగా ఓబన్న పోరాటాలు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవన్న, కౌన్సిలర్లు శివకుమార్, కిరణ్, అశోక్, సభ్యులు కనకరాజు, వెంకటయ్య, రాజు, కృష్ణం రాజు, కనకయ్య, సంపత్ పాల్గొన్నారు.


దూలపల్లిలో ఓబన్న చిత్రపటం వద్ద..


నివాళులర్పిస్తున్న నాయకులు